వంకర గీతలు

డి. కామేశ్వరి

పొడుగాటి వాలుజడా జడలో కదంబమాల, కళ్లకు కాటుక, కుంకుమ బొట్టు, మెడలో నల్ల పూసలు, కంచిపట్టుచీర, అదేరంగు బ్లౌజు, పాదాలచెప్పులు, పమిట భుజం నిండా కప్పుకుని తెలుగుతనం ఉట్టి పడుతున్న వేషంలో పచ్చగా, నాజూగ్గావున్న శాంతి, రావు వెనకాలే హాల్లో అడుగుపెట్టింది.

కళ్లు జిగేలుమన్నాయి. రంగురంగుల కాంతులు చిమ్ముతూ రకరకాల ఆకారాల్లో దీపాలు, నున్నగా మెరిసే ఫ్లోరింగు, చుట్టూ సోఫాలనిండా ఆధునిక దుస్తుల్లో ఆడవాళ్లు, వాళ్ల కెదురుగా నిలబడి కబుర్లు చెబుతూ మగవాళ్లు, చేతుల్లో రంగు రంగుల పానీయాలు, నవ్వులు, మాటలు అంతా అట్టహాసంగా ఉంది. మగవాళ్లంతా ఒకలాగే కనపడుతున్నారు. వైవిధ్యమంతా ఆడవారిలోనే.

చుట్టూ వో డజను జతల కళ్లు కుతూహలంగా యిటు తిరిగాయి. శాంతి బెరుకుగా చుట్టూ చూసి కొద్ది క్షణాలు తల దించుకుంది. రావు [illegible] [illegible].

పెళ్లయి మూడేళ్లయినా, రావు సిక్కింలో ఉండిపోవడం మూలాన శాంతికి సైనికోద్యోగి భార్యగా సాంఘిక జీవితం అనుభవంలోకి రాలేదు. రావుకి యీ ప్రాంతానికి బదిలీ అయి నెల కావస్తూంది. అది ఆమెకి మొదటి అనుభవం.

జనరల్ భగత్ గౌరవార్థం ఆ రాత్రి మెస్‌లో 'సోషల్ నైట్' ఏర్పాటు చేయబడింది. డిన్నరు, ఆ తర్వాత డాన్స్. బయట రెజిమెంటల్ బాండ్ వాద్యాలు వినపడుతున్నాయి.

"నమస్తే జీ!" తెల్ల షార్క్‌స్కిన్ కోటు నల్లబౌ, నల్ల పాంటు, పచ్చగా, పొడుగ్గా ఒకతను [illegible] చేతులు జోడించాడు.

"నమస్తే!" ఉలిక్కిపడింది శాంతి

"నేను లెఫ్టినెంట్ మెహ్రా" పరిచయం చేసుకున్నాడు మెహ్రా.

"శాంతి" మొహమాటపడుతూ చెప్పింది శాంతి

"రండి" మర్యాదగా దారి చూపించి తీసుకు వెళ్ళి ఒక సోఫామీద కూర్చోబెట్టాడు మెహ్రా

అంతకుముందు కూర్చున్న యిద్దరు వెరో వైపు జరిగి ఆమెకి చోటిచ్చారు

"ఏం తీసుకుంటారు ?" అడిగాడు మెహ్రా ఇంగ్లీషులో

"నాకేం వద్దండి"

"మీకు కావాలా, వద్దా అని అడగలేదు నేను!" ఆమె జవాబు వినకుండానే వెళ్ళిపోయాడు మెహ్రా.

"మనం యింతకుముందు కలుసుకోలేదు నేను మిసెస్ అరోరా" కుడివైపు ఆమె తనని తాను పరిచయం చేసుకుంది

"మిమ్మల్ని కలుసుకోడం ఆనందంగా ఉంది, నేను శాంతి,"

"యీమె మిసెస్ తివారి"

"నమస్తే, చాలా సంతోషం! నాపేరు శాంతి" మిసెస్ తివారివంక తిరిగి అంది శాంతి

"ఇంక ఆపేరు మరిచిపోవాలి మీరు ఇక మీదట ఇక్కడున్నంతకాలం మీరు మిసెస్ ఎవరో ఒకరు!" నవ్వుతూ సరిదిద్దింది మిసెస్ తివారి

"క్షమించండి, మిసెస్ రావు!" సిగ్గుపడింది శాంతి అది ఆమెకి మొదటి పాఠం ఏదో పెద్ద నేరంచేసి పట్టుబడ్డ దొంగలా అదోలా అనిపించింది

"మేజర్ రావ్ క్రొత్తగా వచ్చారు గదూ!?—" మిసెస్ తివారి

"అవును, వచ్చి నెలవుతుంది"

మిసెస్ అరోరా పొట్టిగా, లావుగా, తెల్లగా ఉంది పల్చటి నైలాన్ చీర, నెరుస్తున్న వెంట్రుకల్ని చుట్టిన బర్మా ముడి, స్లీవ్‌లెస్ బ్లౌజ్, లిప్‌స్టిక్, వయస్సు పెద్దదయినా, వేషం చాలా ఆధునికంగా ఉంది ఇంగ్లీషులో మాట్లాడాలన్న తాపత్రయమెక్కువే ఉందిగాని అంతగా వచ్చినట్టు కనపడదు

మిసెస్ తివారి పొడుగు పొట్టీ కాకుండా ఉన్నా, లావాటి శరీరం, వయసుకి మించిన వేషం మిత భాషి మాట్లాడినప్పుడు కల్నల్ భార్యనన్న రీవి, అధికారం కనపరుస్తూ మాట్లాడుతుంది కప్పుకున్న షాల్, పెదాలకి రంగు, వగైరా అన్నింటిలాగే యింగ్లీషు మాటలు తరుచు వదలడం కూడ ఆమెకొక ఫ్యాషన్

మిసెస్ దారువాలా ముప్పైఏళ్ల మనిషి మంచి గులాబిరంగు—ఛాయ మంచి విగ్రహం వంటి రంగులో కలిసే చీర, చేతులు, వీపు లేని జాకెట్టు, చెవులు కనపడకుండా నడినెత్తిన చుట్టిన ముడి, లిప్‌స్టిక్— వయ్యారంగా ఒరిగి కూర్చుని ఎవరితోనో ఉల్లాసంగా మాట్లాడుతూంది

శాంతి బెదురుతూ చుట్టూ చూసింది

మిసెస్ రంజిత్‌సింగ్, పొడుగ్గా, లావుగా, మోటుగా, పంజాబీ దుస్తుల్లో, అదోలా కనిపించే ప్రక్కా పాపిడితో, చుట్టూ ఉన్నవాళ్లంతా ఒక మెట్టు తక్కువ ఉన్నట్లు, తాను మాట్లాడుతూంది

మిసెస్ థామస్ పొడుగు. క్రాఫ్‌మీద పుల్ వోవరు, ఎత్తు మడమల జోళ్లు, కత్తిరించిన జుట్టు, పలువు మీద వికారంగా కనిపించే పెదాల రంగు. తనదీదేశం కాదని అందరూ అనుకోవా లన్నట్టుంది

మిసెస్ తులాని సన్నగా, పొడుగ్గా, తెల్లగా ఉంది పల్చటి సిల్కుచీర, దానికి మేచయ్యే స్లీవ్ లెస్ బ్లౌజు, నడినెత్తిన చుట్టిన సిగలోంచి వెండి ఫిలిగ్రీవర్కుతో చేసిన కుచ్చులు వేలాడుతున్నాయి చెవులకి పొడుగాటి జూకాలు, పొడుగాటి లాకెట్ గొలుసు, గాజులు, నగలు, చెప్పులు, హేండ్‌బాగు అన్నీ చీరకి మేచయ్యేటట్టు ఉన్నాయి కార్డిగాన్ తొడుక్కుని, మధ్య మధ్య పోగ్గా సిప్ చేస్తూ, "ఈ కాలంలోనూ ఇలాంటి వాళ్ళుంటారా?" అన్నట్లు వింతగా చూసింది శాంతి వంక.

ఇంకా ఆవ్రక్క మిసెస్ దేశముఖ్— ఇంచు మించు పైమాదిరి వాళ్లలానే వేషం, ఆధునికత ఉట్టిపడుతూ

వీళ్లందరికి అతకని మనిషి మిసెస్ మీనన్ ఒకతే మంచి కళగల మొహం, జరీలేని కంచి చీర, అదేరంగు జాకెట్టు, రింగు చుట్టిన ముడి, కుడిచేతికి బంగారు గాజులు, ఎడం చేతికి వాచి, కేవ్ కప్పుకుంది

శాంతిని చెప్పలేని దిగులు ఆవహించింది

"తీసుకోండి" నల్లరంగు డ్రింక్ ఒక గ్లాసులో తెచ్చి అందించాడు మెహ్రా మొహ మాటపడి, ఇబ్బందిగా చూసింది శాంతి

"అందరూ తాగుతున్నప్పుడు మీరు తాగక పోవడం ఆచారంగాదు, మీ కింకా క్రొత్త కొన్నాళ్లు పోతే మీకే అలవాటు అవుతయి, ఈ కట్టుబాట్లు!" మిసెస్ అరోరా చిన్నపిల్లకి చెప్తున్నట్లు నవ్వుతూ అంది

"కోకోకోలా తాగడానికి అభ్యంతరం ఏమిటండీ!" నవ్వాడు మెహ్రా శాంతి మెల్లిగా గ్లాసు అందుకుంది వలుగురిమధ్య క్రొత్తదనంతో మధనపడడంకన్నా, అలా క్రొత్తదానిలా, తెలియని దానిలా అందర్లోనూ తేలిపోడం మరింత బాధ కరంగా ఉంది

కాసేపు కబుర్లుచెప్పి వెళ్ళిపోయాడు మెహ్రా మిసెస్ అరోరా, మిసెస్ తివారి ఎవరితోనో కబుర్లలో పడ్డారు శాంతి గ్లాసు ఖాళీచేసి చుట్టూ చూసింది ఎవరిచేతుల్లోనూ గ్లాసు ఖాళీగాలేదు మిగతా అంతా తాగడం మానేసి ఉత్తినే చేతుల్లో పట్టుకుని మధ్య మధ్య కొద్దిగా గుటక వేస్తున్నట్లు ఉంది క్షణ క్షణం తప్పులు చేస్తున్నట్లని పించింది శాంతికి మిగతా అందరి వేష భాషలకీ, తనకీ మధ్యనున్న అంతరం, తన ప్రవర్తన మూలాన మరీ ఎక్కువౌతూందన్న భయ మొకటి ఆమెని క్రొత్తగా వెంటాడసాగింది

సరిగ్గా ఎనిమిదిన్నరకి హాలునిండా కలకలం ఆగింది మగవాళ్లంతా గుమ్మం ముందు గుమి గూడారు కరచాలనం జరుగుతోంది జనరల్ దిగాడన్నమాట! బాండ్ వాద్యం ఎక్కువగా విన బడుతోంది ఆడవాళ్ల మాటల సద్దు కొద్దిసేపు ఆగింది. అందరూ అటువైపు చూడసాగారు.

పొడుగ్గా, బట్టతలతో, ఠీవిగావున్న ఒక మనిషి ఆడవాళ్ళ మధ్యకి వచ్చాడు ప్రక్కన బ్రిగేడియర్ నిలబడి ఒక్కొక్కరినే పరిచయం చేస్తున్నాడు.

శాంతి దగ్గర నిలబడ్డాడు జనరల్ నవ్వుతూ నమస్కరించి. శాంతి సిగ్గుపడి సంభ్రమంతో నిలబడి నమస్కరించింది బ్రిగేడియరు పేరు తెలియక కొద్దిసేపు ఇబ్బందిపడి చివరకు "క్రొత్తగ వచ్చారు!" అన్నాడు

"మిసెస్ రావ్" మిసెస్ అరోరా చెప్పింది

"కూర్చోండి ఎక్కడనుంచి వచ్చారు?" అడిగాడు జనరల్ నవ్వుతూ

"రాజమండ్రి"

"రాజమండ్రి—ఎక్కడుంది? తెలుగులాండ్ దగ్గిరా?" అయోమయంగా బ్రిగేడియర్ వంక చూశాడు జనరల్

"మద్రాసు దగ్గిర అనుకుంటాను!" తనకే తెలియదన్నట్లు చూశాడు బ్రిగేడియర్

శాంతికి తను చేసిన పొరపాటు అర్థమయింది కాని సరిదిద్దుకునేలోపునే జనరల్ ప్రక్కకి వెళ్ళి పోయాడు జనరల్ వెళ్ళాక, సన్నగా మిసెస్ తివారి చెప్పింది

"మీరు తెల్సుకోవాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. మీకు తెలియకపోయినా చుట్టూ జూసి ఉండాల్సింది జనరల్ వచ్చినప్పుడు మీరు లేవనక్కర లేదు కూర్చునే నమస్కరించాలి తర్వాత బ్రిగేడియర్ మీపేరు తెలియక ఇబ్బంది పడుతున్నప్పుడు మీ అంతట మీరే మీపేరు చెప్పుకోవాలి"

శాంతికి చెమటలు పోశాయి—ఇంకా కూర్చుంటే ఏమవుతుందో తెలియనట్టుంది కాని వెళ్లడం ఎలా?

పదకొండు కావస్తూంది అప్పటికిగాని ఎవరూ డిన్నర్‌కి వెళ్లలేదు రావు అప్పుడు కనపడ్డాడు శాంతికి కళ్లు ఏవో లోకంలో ఉన్నట్టున్నాయి. ఆమె అతన్ని ఎరిగినట్టు లేదు చేతులూ, కాళ్లూ చాల వినురుతో కదులుతున్నాయి.

"డార్లింగ్! ఎలా ఉంది?" నవ్వుతూ అడిగాడు రావు అదోలా వాసన తగిలింది శాంతికి.

డిన్నర్‌అయి బయటికి వచ్చిన మరో పావు గంటకి హాల్లో వాద్యం మొదలైంది జంటలు కదులుతున్నాయి హాలు మధ్యకి మగవాళ్ళు దగ్గిరకివచ్చి అడుగుతున్నారు ఆడవాళ్లు లేస్తున్నారు శాంతి గుండెలు గబగబ కొట్టుకున్నాయి

"మీతో డాన్సుచేసే గౌరవం నాకు కలిగిస్తారా?" కల్నల్ తివారి మర్యాదగా వంగి అడిగాడు

"క్షమించండి, నావల్లగాదు!" ఎలాగో అన గలిగింది

"పర్వాలేదులెండి" కల్నల్ వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత ఒకరిద్దరు ఇలానే అడిగి వెళ్ళిపోయారు డాన్స్‌కి డాన్స్‌కి మధ్య పచ్చని, తెల్లని ముదురు నల్లనిరంగులపానీయాలు తాగుతున్నారు మగవాళ్లు గంటలు గడిచినకొద్దీ నవ్వులు, కేకలు ఎక్కువ అవుతున్నాయి కాళ్లు తడబడ్తూంటే మాట అస్పష్టమవుతూంటే ప్రతి మనిషీ ఏదో వెర్రిగా మాట్లాడుతూ, బాండ్‌వాద్యానికి లయగా అడుగులు వేస్తున్నారు

రావు వచ్చి తనని డాన్సు చేయమని అడిగితే ఏంటి

బాగున్నట్లనిపించింది శాంతి. లాభం ఎక్కడా కనపడడం లేదు. ప్రతి అయిదు నిమిషాలకి ఎవరో వచ్చి అడగడం, ఒకోసారి కొద్దిగా బలవంతం పెట్టడం కూడా జరుగుతూంది. ఎంత కాలమని తప్పించుకోడం?

రాత్రి రెండు దాటింది. అప్పటికింక మగవాళ్లెవరికీ రెండోమనిషి చెప్తున్నది వినపడుతున్నట్టు లేదు.

వంకర గీతలు

"మీరింతవరకు డాన్స్ చెయ్యనేలేదు!"

తలొగ్గింది శాంతి.

ఎదురుగా జనరల్ భగత్!

"నాకు డాన్స్ రాదండీ!"

"డాన్స్ రాకపోవడమేమిటో వాలుగడుగులు ఇటూ అటూ వేయడానికి! రండి, నేను నేర్పుతాను."

శాంతి ఏం మాట్లాడలేకపోయింది. జనరల్ చెయ్యి చాచాడు. బాండ్‌వాద్యం మొదలైంది. జనరల్ చేతిని పట్టుకుని ముందుకీ, వెనక్కీ, ప్రక్కలకీ అడుగువేసింది శాంతి. ఆమె మొదటిసారి ఫ్లోర్ మీదకి రాగానే చుట్టూ అంతా డాన్స్ మానేసి చప్పట్లు చరిచారు. శాంతి మొగం సిగ్గుతో కందింది.

మీ శిరోజాలకు మిరుమిట్లుగొలిపే సౌందర్యం

కేశవర్ధిని రెడీ మిక్స్‌డ్ హెయిర్ ఆయిల్ వాడండి. సునాయాసంగా మీ శిరోజాల కది ఎంతో అందాన్ని చేకూరుస్తుంది. నిత్యం, రోజు కొకసారి రవ్వంత రాసుకుంటే చాలు. అందువల్ల మీ శిరోజాలు విడుపుగా, నిగనిగలాడుతూ, మెత్తగా పట్టుకుచ్చులా పెరుగుతాయి. ఎప్పుడూ జిగురుగా చేతికంటు గోవటంగాని, బిరుసుగా గాని వుండవు.

కేశవర్ధిని రెడీ మిక్స్‌డ్ హెయిర్ ఆయిల్ వాడడం ప్రారంభించి. మీ శిరోజాలు ఎంత మనోహరంగా వికసిస్తాయో చూడండి.

కేశవర్ధిని రెడీ మిక్స్‌డ్ హెయిర్ ఆయిల్

కేశవర్ధిని 'కాన్‌సన్‌ట్రేటెడ్' పొడుపుకే.

కేశవర్ధిని షాంపూ మీ శిరోజాలను పరిశుభ్రంగాను, ప్రకాశవంతంగాను ఉంచుతుంది.

కేశవర్ధిని — మీ నిత్య శృంగార క్రమంలో అంతర్భాగమే.

కేశవర్ధిని

కేశవర్ధిని ప్రొడక్ట్సు
కోయంబత్తూరు-1

"క్షమించండి, ఇంక చాలు, నాకు అలసటగా ఉంది" అంది శాంతి బాండ్ ఆగగానే

"మరేం ఫరవాలేదు—రండి" జనరల్ ఆమెని సోఫాదాకా తీసికెళ్ళి కూర్చున్నాక, మర్యాదగా వంగి కృతజ్ఞతచెప్పి గుంపులో కలిశాడు ఆమె వెంటనే లేచి ఎవరూలేని మూలకిచేరి కూలబడింది. ఆ ప్రక్కనే మిసెస్ మీనన్ ఉంది

"ఇంకా ఎంతసేపుంటారు, వీళ్ళంతా?" అడిగింది శాంతి

"జనరల్ ఇష్టం అతను వెళ్ళేదాకా ఎవరు కదలరు!" నవ్వుతూ అంది మీనన్ రావు దూరంగా కనపడ్డాడు నిలబడి ఎవరితోనో మాట్లాడుతూ సైగచేసి పిల్చింది శాంతి

"వెళ్దాం ఇంక" అంది శాంతి నిద్రకి వాలుతున్న కళ్ళతో

"డోంట్ బి సిల్లీ!" రావు నవ్వి వెళ్ళిపోయాడు.

శాంతికి నిద్ర ముంచుకువస్తోంది మిగతా అంతా ఎలా నిబ్బరించుకుంటున్నారో అర్థం కాలేదు మొదట్లో ఉన్న బెరుకు, క్రొత్తదనంపోయి విసుగుదల హెచ్చయింది డాన్స్ తర్వాత డాన్స్, చివరకది ఏరకం డాన్సో తెలుసుకోలేనివిధంగా తయారైంది.

మూడున్నర గంటలవేళ, "ఒకే, ఛాప్స్! థాంక్యూ, గుడ్‌నైట్!" అని చెప్పి, ఆడవాళ్ళందరికి నమస్కరించి, కారుకేసి నడిచాడు జనరల్ జనరల్ వెనకాలే బ్రిగేడియర్, కల్నల్స్ అందరూ నడిచారు

దారిపొడుగునా, ఇంటికి వచ్చాక, శాంతి రావుతో ఏమేమో మాట్లాడాలనుకుంది ఎన్నో అడగాలనుకుంది అక్కడి కొందరి మనుషుల ప్రవర్తనని, వాళ్ళ ఆచారాలమీద, పద్ధతులమీద, తన అభిప్రాయాల్ని ఏవేవో చెప్పాలనుకుంది చర్చించాలనుకుంది కాని ఇంటికి రాగానే బట్టలైనా మార్చకుండా మంచంమీదపడి నిద్రపోయేడు రావు

*　　　*　　　*

మర్నాడు ఉదయం రావు తొమ్మిదిన్నరకి లేచాడు స్నానం వగైరాలు కానిచ్చి వచ్చేసరికి పదిన్నర అయింది అప్పటికి శాంతి వంట కూడ పూర్తయింది

రావుకి కాఫీ అందిస్తూ, ఏభావం వెలిబుచ్చని అతని మొహంలోకి చూసింది క్రితం రాత్రి కళ్ళలో మైకం ఆమె కళ్ళముందు కదిలింది

"మీరు తాగుతారని నాతో ఎప్పుడూ చెప్పలేదేం?"

"అదేమంత ఘనకార్యమని ప్రకటించుకోవాలి?"

"తాగక పోతేనేం?"

రావు నవ్వాడు సమాధానం చెప్పలేదు.

"రాత్రి నేనున్నాన్న సంగతే మీకు గుర్తున్నట్టు లేదు!"

"నిన్ను కనిపెట్టి చూస్తూనే ఉన్నాను నువ్వు ఎవరితోనూ మాట్లాడకుండా తలదించుకు కూర్చోడం జనరల్ వచ్చినప్పుడు విల్సుని తడబడడం నిన్నందరూ డాన్స్‌కి పిలవడం, నీవు బిత్తర చూపులు చూడడం, చివరన జనరల్‌తో డాన్సు, ఆఖర్న అక్కడ మిసెస్ మీనన్ దగ్గరకివచ్చి, సగం నిద్రలో కూలబడ్డం—అంతా చూస్తూనే ఉన్నాను!"

శాంతి సిగ్గుపడి తలదించింది

"చూడు శాంతీ, నీకు, నాకు ఇష్టమున్నా లేకపోయినా మనం ఇక్కడికి వచ్చాం ఇప్పుడు ఇక్కడున్నప్పుడు ఇక్కడి పద్ధతులు, అలవాట్లు, కట్టుబొట్లు పాటించడం మంచిది ఎప్పుడో ఒకసారి తాగినంతమాత్రాన పోయేదేం ఉండదు కాని తాగకపోతే, నలుగుర్లోనూ వెలిగా ఉన్నట్టవుతుంది అలాగే నువ్వూ అందర్లా కాకుండా ఎవరితో మాట్లాడకుండా ఒక్కత్తెవీ కూర్చుంటే పోయేదే ముండదు గాని, సాంఘికంగా వెనకబడినట్టు చూస్తారంతా వాళ్ళకా అవకాశం ఎందుకు కలిగించాలి?"

"అయితే నేనూ డాన్స్ చేయాలంటారు?"

"ఏమిటి పోతుంది డాన్స్ చేస్తే?"

"మీరెన్ని చెప్పండి, నావల్లగాదు. అలా పరాయి మగవాణ్ని పట్టుకుని అసలీ విదేశీ పద్ధతులు, అలవాట్లు మనదేశంలో ఎందుకో ఇంకా?"

రావు మళ్ళీ నవ్వాడు, శాంతి కళ్ళలోకి చూసి ఆ నవ్వుకి శాంతికి కోపం వచ్చింది "నువ్వు ఏం తెలియని అమాయకురాలివని" చెపుతోన్నట్టుంది, ఆ నవ్వు

"మీరలా నవ్వితే నాకు కోపం వస్తుంది"

"నీకు కోపం వస్తే నాకు బాగుంటుంది" ప్రేమగా నవ్వాడు రావు

మొదట కొన్ని క్షణాలు ఏం చెప్పాలో తెలియని సందిగ్ధంలో పడింది శాంతి తర్వాత ఆమె మనసులో మాట చెప్పుకోవాలన్న ఆత్రుత ఎక్కువవుతూంటే మెల్లిగా మొదలుపెట్టింది

"నిన్నరాత్రి నన్ను వాళ్ళంతా ఏదో వింత వస్తువుని చూసినట్టు చూస్తుంటే నా కెంత చిన్నతన మనిపించిందో తెలుసా? వాళ్ళకన్న ఏదో తక్కువ అన్నట్టు చూసి మాట్లాడడం! క్రొత్తలో తెలియక ఏదో చిన్న పొరపాట్లు చేశానే అనుకోండి అంతమాత్రాన మరీ అంత ఇదిగా మొగంమీద చిన్నబుచ్చుకునేలాగ చెప్పాలేమిటి?"

రావు నవ్వాడు, మళ్ళీ అదే ధోరణిలో

"శాంతి డార్లింగ్! నిన్న నీ వేషం చూస్తే నాకేమనిపించిందో చెప్పనా? కోపం తెచ్చుకోకూడదు సుమా!"

"చెప్పండి, ఫరవాలేదు"

"పందొమ్మిదో శతాబ్దపు ఆదర్శ భారత నారీమణి అని బిళ్ళ ఒకటి మెళ్ళో వేలాడేసి మ్యూజియంలో పెట్టాలనిపించింది"

"మీకు అలా అనిపించి ఎందుకు చెప్పలేదు?"

"నేను చెపితేకన్నా, నలుగుర్లోనూ చూస్తే నీకే తెలుస్తుందని వూరుకున్నాను!"

శాంతి చాలసేపు మాటాడలేదు

"శాంతీ! నువ్వు తెలివైనదానివి చదువు, అందం, జ్ఞానం వివేకం అన్నీ ఉన్నాయి. నిన్ను చూస్తే నా కెంత గర్వంగా ఉంటుందో తెలుసా. అయినా నువ్వు కొంచెం మారాలి శాంతి రోమ్‌లో ఉన్నప్పుడు రోమన్‌లాగ ఉండమని ఒక సామెత ఉంది అలాగ యిక్కడున్నప్పుడు ఇక్కడివాళ్ళలాగ ఉండడం అవసరం. వాలుజడలు, జడకుచ్చులు మానేసి ఇప్పటి ఫేషన్ ప్రకారం ముడులు చుట్టుకోడం, ఎప్పుడూ కంచి జరీ పట్టుచీరలే కాకుండా నాజూకువి కట్టడం మొదలైనవన్నీ పెద్ద విషయాలేం కావు! నీ కిష్టమైతే మారడం నీ చేతిలో పని ఇదివరకు నేను ఒకటి రెండుసార్లు చూచాయగా అన్నా నీవు పట్టించుకోలేదు అలా మారితే నలుగుర్లోనూ కలసి మెలసి ఉండడం సులభమైనప్పుడు అలా ఎందు కుండకూడదు? పోయేదేముంది ఇంతలో ఇక్కడింకోటి గుర్తుంచుకో. అందరితో కలసి మెలసి ఉండడంవల్ల నీ గౌరవం హెచ్చడమే కాకుండా, సాంఘికంగా నా స్థాయి కూడ హెచ్చవుతుంది మిగతా చోట్లలా కాదు ఇక్కడ. మిగతా ఉద్యోగాలలా కాదు ఆర్మీ ఆఫీసరు ఉద్యోగం. ఆడా, మగా అంతా చనువుగా కలసి ఉండేచోట, నీవు వెలిపడినట్లు ఉంటే, నీతోపాటు నేనూ వెలిగా ఉండిపోతాను! ఒకరకంగా చూస్తే నలుగుర్లోనూ నా పరపతి, గౌరవం నీమీద ఆధార పడుంటాయి!"

"అయితే స్లీవ్‌లెస్ బ్లౌజు, లిప్‌స్టిక్‌లు, నైలాన్లు వాడకపోతే అనాగరికులు క్రిందే లెక్క?"

" అదికాదు శాంతి, లోకంతోపాటే మనమూ, రోజులు మారుతున్నాయి ఎప్పటి కాలానికి తగ్గట్టు అందరిలా ఉంటే తప్పేముంది"

"అయితే రేపట్నుంచి స్లీవ్‌లెస్ బ్లౌజులు, లిప్‌స్టిక్, షిఫాన్ చీరలు, క్రొత్తరకం హెయిర్ స్టయిల్సు మొదలుపెడతా నుండండి. డాన్సు పాఠాలు కూడ నేర్చుకోమంటారా?"

"డాన్స్ అంటే నీ కిష్టంలేదని తెలుసు! కాని



సరికొత్త రుచి ఆరోగ్యానిచ్చే అమరపానీయం

ఫ్రూటాల్



తయారు చేయువారు
ఇండియా కన్నింగ్ ఇండస్ట్రీస్
విజయవాడ-3.

NVKR

అతిమూత్ర రోగులందరికీ ఉచిత సలహా

మూత్రము ద్వారా చక్కెర వెలువడుట "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి, (Diabetes Mellitus) చక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతిమూత్రవ్యాధి (Diabetes Insipidus) అనబడును. అమిత ఆకలి, దాహము, శరీరమంతా పోట్లు, బరువు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూత్రకోశము, హృదయము బలహీనమగుట మున్నగునవి కూడ పొడసూపవచ్చును వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి తీయు వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు, ఇన్‌జెక్షన్లు, కఠిన పత్యములు, ఉపవాసములు లేకుండ తమ వ్యాధిని నివారణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మించిపోకముందే మాకు వ్రాయండి.

VENUS LABORATORIES (A. M.)
P. O. Box No 587 Calcutta-1.

వంకర గీతలు

అందులో తప్పేం కనపడదు నాకు ! ఇదంతా పెద్ద కుటుంబం. ఇక్కడున్న ఆఫీసర్లు అందరూ నీకు సోదరుల్లాంటివారు మనసులో ఆ భావం ఉన్నప్పుడు, పరాయి మగవాణ్ణి తాకామన్న ఆలోచన రాదు పవిత్రత అన్నది మనసులో ఉం ంది నిన్న జనరల్‌తో డాన్స్ చేశావు నీకేమనిపించింది ? అతనికి నీ తండ్రి అంత వయసు ఉంటుంది అతను నీ చేతిని పట్టుకుని కాసేపు అటూ యిటూ తిరిగితే యిందులో అపచారం, అవినీతి ఏముంటుంది చెప్పు ?''

" నేనేదో తెలిగ్గా మాట్లాడితే, మీ రెండు కంత సీరియస్‌గా ఉపన్యాసాలు దంచుతున్నారు ." చిలిపిగా అతని జుట్టు రేపింది శాంతి

* * *

"క్లబ్బులో యివాళ రాత్రి పిక్చరున్నట్టు చెప్పలేదేం ? నిన్న సర్క్యులర్ వచ్చిందటగా ?'' మధ్యాహ్నం భోజనం చేస్తూ అడిగాడు రావు. ఆఫీసులో మిసెస్ మాటల సందర్భంలో 'పిక్చర్‌కి వస్తున్నారా ?' అని అడిగేవరకు రావుకి తెలియదు

"ఎలాగు వెళ్లడం అవదని చెప్పలేదు "

"ఏం ! ఎందుకు అవదు ? రాత్రి భోజనంచేసి ఏడు గంటలకి వెడితే పదిలోపల వచ్చేస్తాం, ఇందులో వీలవక పోవడానికి ఏముంది ?''

"బాబుకి తొమ్మిది గంటలకి ఫీడింగ్ టైము, సుజాకి అన్నం అది ఎవరు పెడతారు ?''

"ఒక్కపూటకి మరేం కొంప మునగదులెద్దూ, ఆయా, రాము ఉన్నారుగా ! సుజాకి అన్నంపెట్టి వెడదాం, ఆయా బాబుకి పాలు పడుతుంది, మంచి పిక్చర్ !''

* * *

"తొందరగా కానియ్యి, టైమయింది !'' టై కట్టుకుంటూ కేకవేశాడు రావు

"అయిపోయింది !'' అంటూ వచ్చిన శాంతిని చూసి నుదురు చిట్లించాడు రావు

"మళ్లీ అదే వేషం ! ఎప్పుడూ ఆ పట్టుచీరలే కాకపోతే మొన్న కొన్న షిఫాన్‌చీర కట్టుకోకూడదూ ? ఆ నల్లపూసలు, మట్టెలు ఒక్కపూటకి తీసేస్తే మరేం పాతివ్రత్యానికి భంగం రాదులే ! శోభనం పెళ్లికూతుర్లా అన్నిపూలేమిటి? ముడి చుట్టుకోకూడదూ !'' శాంతిని ఆపాదమస్తకం పరీక్షిస్తూ అన్నాడు రావు

శాంతి ఇబ్బందిగా మొహంపెట్టి "ఏమిటో నాకు వాలుజడే కంఫర్టబుల్‌గా ఉంటుంది. ఆ ముడి నాకు సరిగా కుదరదు ఇప్పుడు మొదలుపెడ్తే వో అరగంట పడ్తుంది ఈసారికి ఇలా రానిద్దురూ !'' చూపులు తప్పిస్తూ అంది.

మౌనంగా స్కూటర్ స్టార్ట్ చేశాడు రావు

"ఆయా, బాబుకి సరిగా తొమ్మిది గంటలకి పాలుపట్టు ఫ్లాస్కులో పోశాను సుజాని ఏడిపించకుండా పడుకోబెట్టు రామూ !''

"ఏమిటి వో రెండుగంటలకి అన్ని అప్పగింతలు పెడుతున్నావు ? ఏది నీ కార్డిగాన్ తెచ్చుకోలేదా ?''

"పర్వాలేదు లెద్దురూ, ఇవాళ అట్టే చలిగా లేదు మళ్లీ లోపలికి వెడితే ఆలస్యం '' రావు కింకేం చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియలేదు.

* * *

ట్యూబ్‌లైట్ల కాంతిలో క్లబ్బంతా వెలిగిపోతూంది రకరకాల మనుష్యులు, రకరకాల ఫాషన్లు కొందరు అటూ యిటూ తిరుగుతూ పరిచితుల్ని పరామర్శిస్తున్నారు కొందరు నిల్చుని మాట్లాడుతున్నారు కొందరు అక్కడ వేసిన కుర్చీల్లో కూర్చుని మాగ్‌జైన్లు తిరగేస్తున్నారు. పిక్చరు ఇంకా ఆరంభించలేదు అది అక్కడ పనిచేసే ఆఫీసర్లకోసం ప్రత్యేకించిన క్లబ్బు. ఓపెన్ ఎయిర్ థియేటర్లో వారానికి ఒకసారి సినిమా ఉంటుంది రోజూ పేకాట, బిలియర్డ్స్, టెన్నిస్ . ఆటలతోబాటు అప్పుడప్పుడు డాన్సులూ డిన్నర్లూ కూడ జరుగుతుంటాయి

రావుని, శాంతిని గమనించి కూడ ఎవరూ పట్టించుకోలేదు ఆరోజు మెస్‌లో పరిచయం అయినవారే కాకుండా యింకా చాలామంది ఉన్నారు. ఆడవాళ్ల నవ్వుల్తో క్లబ్బు ఎగిరిపోతూంది క్రితం సారి కంటె యింకా ఎక్కువ ఆడంబరంగా తయారయారు అందరూ, ఒక్కొక్కరు ఒక్కొక్క ఫాషన్‌కి నమూనా అన్నట్టు

రావు మొహంచూసి, అతని భావం అర్థం చేసుకుని ఆడవారి గుంపులోకి నడిచింది శాంతి. అంతవరకూ పెద్దగా నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటున్న వాళ్లంతా ఒక్కసారి మౌనం వహించారు

"ఇవాళ ఎంత సుదినం ? మీరు క్లబ్బుకి వచ్చారు !'' మిసెస్ తులాని అడిగింది, కొంతసేపటికి, హాస్యం, హేళన మిళాయించి అంతా ముసిముసిగా నవ్వి కళ్లతో మాట్లాడుకుంటున్నారు.

"రోజూ సాయంకాలం ఏం చేస్తారు ? సాయంకాలం ఓ గంట క్లబ్బుకి రాకూడదూ ?'' మిసెస్ తివారి అడిగింది

"వీలునిబట్టి చూస్తాను'' వాళ్ల అహంకారాన్ని సహించలేక అదోలా అంది శాంతి.

సినిమా మొదలైంది లైట్లారిపోయాయి.

"చూశావా, యివాళ కూడ ఎవరూ నీతో సరిగా మాట్లాడలేదు నీ ధోరణి మారేవరకు మనని అందరూ యిలాగే ట్రీట్ చేస్తారు !'' క్రోధంతో అన్నాడు రావు

శాంతి మనసులో చెప్పలేని ఆందోళన చెలరేగింది బలమైన శక్తులేవో తనకి ఇష్టంలేని దారివెంట పొమ్మని తనని తోస్తున్నట్టయింది.

* * *

"అరే, . . యిది కలా, మాయా ? నన్నునుగ్రహించి దిగివచ్చిన అప్సరసా ?'' స్లీవ్‌లెస్ జ్లౌజ్, షిఫాన్ శారీ, చెవులు కప్పుతూ నడినెత్తిన చుట్టిన సిగ, లిప్‌స్టిక్, నాజూకు స్లిప్పర్లు, నవనాగరికంగా కనపడిన శాంతిని చూడగానే ఆశ్చర్యపోయేడు రావు

"ఏం, తృప్తి అయిందా మీకు ? ఇంకా ఏమయినా మిగిలాయా ?'' కొంచెం నిష్ఠూరంగా అన్న శాంతి భుజం తడుతూ,

"కోపమా శాంతీ ! ఎంత బాగున్నావో తెలుసా యిలా ? వాళ్లందరికంటె నీకు యీ స్టయిలు చాల బాగా అమరింది గుడ్ గర్ల్ ! యులుక్ వెరీ స్మార్ట్ ! ఇలా చెప్పినట్టు వింటే నా కెంత బాగుంటుందో తెలుసా ?'' మురిపెంగా చూస్తూ దగ్గరికు తీసుకున్నాడు

"పదండి, క్లబ్బుకి వెడదాం'' శాంతి ఇవ్వాళ అంది

[illegible]

గ్రహమా ? హాస్యమా, కోపమా ?"

"ఎందుకంత ఆశ్చర్యపోతారు ? ఇకమీదట మీ యిష్టం వచ్చినట్టే ఉండదల్చుకున్నాను శాంతి, మిసెస్ రావుగా క్రొత్తరూపం దాల్చ దల్చుకుంది అంతే ! ఇవాళ మిసెస్ తులాని దగ్గరకి వెళ్లి క్రొత్తరకం హెయిర్ స్టయిల్సు నాలుగయిదు నేర్చుకు వచ్చాను. ఆమె డాన్సు కూడ నేర్పుతానంది. ఇక మీదట నాతో రావడం మీకు తలవంపుగా ఉండదు !"

"తలవంపు అని నే నెప్పుడయినా అన్నానా? వన్నెందుకు అర్థం చేసుకోవు? అందరికంటె చదువు, అందం అన్ని ఎక్కువే అయినా అందరి ముందు తీసికట్టుగా ఉండడం ఎందుకన్నాను! అంతేగా?" అనునయంగా అన్నాడు రావు ఆమెని శాంతపరచాలని

"సర్లెండి, మిమ్మల్ని నేనేమి అనడంలేదు, వూరికే అన్నాను వెళ్దామా, మరి!" క్లబ్బులో అందరూ శాంతిని పరీక్షగా చూశారు ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు ఆనాడు అందరి కళ్ళూ ఆమెమీదనే ఉన్నాయి.

* * *

"ఇవాళ మిసెస్ దారువాలా ఫోన్ చేసింది నాలుగు గంటలకి 'లేడీస్ పార్టీ' ఉంది రమ్మని. వెళ్లనా?" మధ్యాహ్నం డైనింగ్ టేబిల్ దగ్గర అడిగింది శాంతి

ఎన్నడూ పార్టీలకి వాటికి ఎన్నోమార్లు అడిగితేనేగాని రాని శాంతి తనంతట తానుగా అడగడం ఆనందం ఆశ్చర్యం కలిగించింది

"తప్పకుండా వెళ్ళు ఇందులో అడిగి వెళ్లేందుకు ఏముంది శాంతీ! పిల్లల గొడవ నేను చూసుకుంటానులే!"

"తొందరగావచ్చి, వచ్చాక చేస్తాను వంట"

"చూడు తిండి అన్నది పెద్ద ఆలోచించాల్సిన విషయంగాదు నువ్వక్కడనించి వచ్చాక వంట చేయక్కరలేదు! ఏ క్యాంటీన్‌లోనో కానిచ్చేద్దాం ఇవాళ్టికి!"

అర్థం చేసుకున్నట్టు నవ్వింది శాంతి

* * *

"ఏం ఇంకా రావడంలేదా మీరు? ఏం చేస్తున్నారు ఇంతసేపు?" మామూలు వేళదాటిపోయాక ఆఫీసుకి ఫోను చేసింది శాంతి.

"సారీ డియర్, ఇప్పుడిప్పుడే రావడానికి వీల వదు, ఏం?"

"మీరు వస్తే క్లబ్బుకి వెడదామని రెడీ అయి కూర్చున్నాను"

"వెరీసారీ, నా కివాళ వీలవదు. రేపు వెడదాంలే" ఫోను పెట్టేయబోయాడు

"మిసెస్ మీనన్ ఇక్కడికి వచ్చింది రమ్మంటూంది ఆవిడతో వెళ్లనా?"

"వెళ్తావా? సరే వెళ్లు"

"తొందరగా వచ్చేస్తాన్లెండి బై బై"

* * *

"అబ్బ ఇంతసేపు చేశావేమిటి? బాబు ఎందుకో ఏడ్చి ఏడ్చి ఇప్పుడే నిద్రపోయాడు సుజా ఆకలి అని ఏడుస్తూంది" ఎనిమిది గంటలకి తిరిగి వచ్చిన శాంతిని చూసి కొంచెం చికాకు పడ్డాడు రావు.

"ఏం ఎందుకు ఏడ్చాడు బాబు? పాలుపట్టి వెళ్లానే? ఆ ఆయా ఏం చేస్తూంది? బేబికి ఆకలంటే అన్నం పెట్టకపోయారా? వండి వెళ్లాను!"

"ఇంతసేపూ అక్కడ కూర్చోడ మెందుకు?" ఆఫీసుతో పని భారం రావుమీద పని చేసింది

"కార్డ్సులో కూర్చుంటే టైం తెలియలేదు. అందులో రమ్మీ! మొదట అయిదు రూపాయలు పోగానే కసి ఎక్కువైంది దాంతో ఇంకో పది రూపాయలు పోయాయి అందులో సగమైనా రాబట్టాలని కూర్చుంటే ఈవేళ అయింది!"

"సరే, ఏదో ఒకటయింది! ఇకనైన త్వరగా కానియ్యి"

"నిన్న పర్సులో మూటయాభై ఉండాలి ఇప్పుడు ఏభయ్యే ఉన్నాయి ఏమైనా ఖర్చు చేశావా శాంతీ?" పర్సు చూసుకుంటూ అడిగాడు రావు

డ్రస్సింగ్ టేబిల్ దగ్గర కూర్చుని కను బొమలు పెన్సిలుతో దిద్దుకుంటున్న శాంతి నిర్లిప్తంగా, "నిన్న బాటాషాపులో షూస్ వచ్చాయంటే మిసెస్ దారువాలతోబాటు నేనూ తీసుకున్నాను. దానికో ఇరవై టెయిలర్‌కో ఇరవై మొన్న మిసెస్ తులాని కొన్నలాంటి చీర ఒకటి నలభై రూపాయలకి తీసుకున్నాను ఎల్లుండి పార్టీకి ఎడ్వాన్సు వో ఇరవై ఇవ్వాల్సి వచ్చింది!"

రావు నుదురు చిట్లించాడు "టైలర్‌కి ఇరవై ఏమిటి? ఏం కుట్టించావు?"

హోటల్ సర్వరుతో: ఏం టోయి బొగ్గులాగుందేమిటి పల్లేములో?

సర్వరు: డబుల్ రోస్ట్ పెసరట్టు సార్!

నల్లజర్ల అనంతకుమార్ (కాకినాడ)

"వీపుమీద రకరకాల డిజైన్లు కత్తిరించి స్లీవ్‌లెస్ బ్లౌజులు కుట్టడానికి ఎవరో ఎక్స్‌పర్ట్ టైలర్ ఉన్నాడంటే ఒక నాలుగు కుట్టమని ఇచ్చాను!"

"మిషనుందిగా, నువ్వు కుట్టుకోలేకపోయావా?"

"నా కా ఫాషన్లు తెలియవు, అదీకాక తీరుబడిలేదు"

ఇదివరకు ఇంట్లో పిల్లలవి, తనవి అన్నీ స్వయంగా కుట్టుకుని ఒక్క పైసాయినా దుబారా కాకూడదనే శాంతేనా అని అయోమయంగా చూశాడు రావు

"ఎల్లుండి పార్టీ ఏమిటి?"

"మేమంతా వారానికి ఒకరింట్లో పార్టీ ఇచ్చుకోవాలని నిర్ణయించుకున్నాం ఎల్లుండి నా వంతు పక్కు ఆడవాళ్ళ పార్టీ మీరా రోజు దయచేసి బయటికి ఎక్కడికైన వెంచేయుమని ప్రార్థన" నవ్వింది శాంతి

"రేపు ఇన్సూరెన్సు ప్రీమియం కట్టాలని ఉంచాను అది కాస్త నీ ఫాషన్లకి, సరదాలకి ఖర్చు పెట్టేశావన్నమాట!" అదోలా అన్నాడు రావు

"నాకేం తెలుసు, పొరపాటయింది క్షమించండి" చిన్నపుచ్చుకుని అంది శాంతి

"సర్లే తప్పు నాది!"

* * *

వారం రోజులు ఏదో పనిమీద ఢిల్లీ వెళ్ళాడు రావు. ఆరోజే తిరిగి వచ్చాడు రావు. వచ్చేసరికి రాత్రి ఏడయింది ఇంట్లో అడుగు పెట్టేసరికి సుజాత ఒక్కర్తే కనిపించింది మంచంమీద కూర్చుని ఆడుకుంటూ ప్రక్కలు అన్నీ రేగి ఉన్నాయి ఇంటినిండా బొమ్మలు, పుస్తకాలు, బట్టలు అన్నీ పడిఉన్నాయి ఏవి ఉండాల్సిన స్థానంలోలేవు కాస్సేపటికి ఆయా తిరిగివచ్చింది బాబు నెత్తుకుని.

"మేమ్ సాబ్ క్లబ్బుకి వెళ్లారు! నేను బాబు ఏడుస్తూంటే అలా ఆడించడానికి తీసుకువెళ్ళాను రాము బజారుకి వెళ్ళాడు అమ్మాయిగారు అంతా చిందర వందర చేశారు!" "ఇల్లంతా ఇలా ఉండే మిటి? సుజాని ఒక్కర్తినీ వదిలి అంతా ఏమయ్యారు' అని కేకలు వేసిన రావుకి భయపడుతూ పరిస్థితి వివరించింది

తిన్నగా క్లబ్బుకి బయలుదేరాడు రావు

అడుగు పెట్టగానే శాంతి కనిపించింది డాన్సు ఫ్లోర్‌మీద జంటలమధ్య అతనెవరో రావుకి తెలియదు ఫాక్స్ ట్రాట్ వాద్యానికి లయగా అడుగులు వేస్తున్న శాంతి నేర్పుకి ఆశ్చర్యపోయాడు రావు ఫాక్స్‌ట్రాట్ ఆగింది వాల్ట్జ మొదలైంది మళ్లీ అతనితోనే ఎంత సులభంగానూ వాల్ట్జ చేసింది శాంతి

రావు దగ్గర్లో ఒక పేం కుర్చీలో కూలబడి బేరర్ని "ఏక్ బడా బి కె" తెమ్మని ఆజ్ఞాపించాడు

డాన్సు కొద్ది నిమిషాల విరామంకోసం ఆగింది మెడని పమిట చెంగుతో తుడుచుకుంటూ నిదానంగా నవ్వుతూ అతనితో టేబిల్ దగ్గరకి నడుస్తున్న శాంతి రావుని చూసింది అప్పటికే రావు బ్లాక్ నైట్ విస్కీ నాలుగు పెగ్గులు రుచి చూశాడు

"ఎప్పుడు వచ్చారు?" సంభ్రమంగా అడిగింది శాంతి ఎదురుగా కూర్చుంటూ

రావు మాట్లాడలేదు చేతిలో గ్లాసుని గుండ్రంగా తిప్పాడు శాంతికి సగం అర్థమయినట్టయింది ఆ మౌనం

"రండి ఇంటికి వెడదాం" శాంతి లేచింది

రావు ఆఖరి గుటక మింగి గ్లాసు బలంగా టేబిల్‌మీద పెట్టి లేచాడు రావు వెనకాల స్కూటర్ మీద కూర్చుని అతని భుజాలు రెండూ గట్టిగా పట్టుకుని తలని అతని వీపు కానించింది శాంతి అతను పోతున్న వేగంలో, ఆ మౌనంలో అతని మనసులోని భావాలు ఎన్నో వ్యక్తమవుతున్నాయి.

కళ్ళు చెదిరే ఆవేశంలో ఎటూ చూడలేక కళ్ళు మూసుకుంది శాంతి ఏదో ఆవేదన రేగింది కళ్లెదుట రంగు రంగుల గీతలు ఎలువుగా, వంకరగా అడ్డదిడ్డంగా, మెరుపుల్లా మెరిసి మాయమౌతున్నాయి తను ఆ గీతల్లో బందీగా అనిపించింది

తను గీత దాటిందా? వాటన్నింట్లో ఏది తను దాటగూడని గీత? అంతా చెల్లా చెదురుగా ఉంది.

"అబ్బ ఏమిటా విసురు? తగ్గించండి" గట్టిగా అరచింది శాంతి, వాలు గాలిలో అతనికి వినపడదన్న భయంతో

"అంత భయమెందుకు? ఇంత వేగంతోపోవడం ఇదీ ఫాషనే!" పొడిగా అన్నాడు రావు

శాంతి కళ్ళు మూసుకుని అతన్ని గట్టిగా పట్టుకుంది ఆమె కళ్లముందు ఎన్నో గీతలు మెరిశాయి వంకర టింకరగా, మెరుపుల్లా! ★